9న కాశీబుగ్గలో వైసీపీ విస్తృతస్థాయి సమావేశం

వైసిపి పట్టణ అధ్యక్షులు శిష్టు గోపి

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కాశీబుగ్గ కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఈనెల 9న మధ్యాహ్నం రెండు గంటలకు జరగనున్న వైసీపీ విస్తృతస్థాయి సమావేశమును విజయవంతం చేయా లని వైసిపి పట్టణ అధ్యక్షులు శిష్టు గోపి కోరారు. ఈ మేరకు ఆదివారం వైసిపి నాయకులను కలిసి సమావేశానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ మాజీ మంత్రి డా. సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో జరగనున్న సమావేశానికి జిల్లా అధ్యక్షులు ధర్మా న కృష్ణదాస్, శ్రీకాకుళం పార్లమెంట్ వైస్సార్సీపీ సమన్వయకర్త తమ్మినేని.సీతారాం మరియు శ్రీకాకుళం పార్లమెంట్ పార్టీ పరిశీలకులు ఎమ్మెల్సీ కుంభ రవిబాబు ముఖ్య అతిథులుగా హాజరు అవుతారని తెలిపారు. బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ..(చంద్రబాబు మేనిఫెస్టో గుర్తుకు తెస్తూ) పలాస నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం విజయవంతం చేయడం కోసం పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పర్యటించి పార్టీ నాయకులకు ఆహ్వానించడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ బోర కృష్ణారావు(బుజ్జి), బడగల బల్లయ్య, పట్టణ ఉపాధ్యక్షులు నర్తు వెంకటరమణ, యూత్ అధ్యక్షులు పోతనపల్లి హరిప్రసాద్, మునిసిపల్ కో- ఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్ కుమార్, దున్న సత్యం, మునిసిపల్ కౌన్సిలర్ బోర చంద్రకళ, బోర భగవతి రెడ్డి, 31వ వార్డు కౌన్సిలర్ జోగి సతీష్, పట్టణ ప్రధాన కార్యదర్శి బిరాటి వల్లభరావు, వల్లభ వైకుంతరావు, కింతల.శివయ్య మాస్టర్, కింతల. కిషోర్, తలగాన కిషోర్, తామాడ సంతోష్, దున్న చంటి తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధితో మహిళ మృతి

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: మండలం మెట్టూరు పంచాయతీలో ఒంకులూరు గ్రామానికి చెందిన దుమ్మి లక్ష్మీదేవి ఆదివారం మృతి చెందారు. రెండు కిడ్నీలు పాడై పోవడంతో గత కొంత కాలంగా డయాలసిస్ చేసు కుంటున్నారు. లక్ష్మీదేవికి భర్త రాజు మరియు కుమార్తె ఉన్నారు. ఉద్దానంలో కిడ్నీ మహమ్మారి వలన రోజు కొకరు మృత్యువాత పడుతున్నారని ఉద్దానం ప్రజలు ఆవేదన చెందుతున్నారు. లక్ష్మీదేవి కుటుంబానికి గ్రామస్తులు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

తొలి అడుగు ఇంటింటికిలో పాల్గొన్న ఎమ్మెల్యే మామిడి

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం: కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను పురస్కరించుకుని పాతపట్నం నియోజకవర్గం పాతపట్నం మండలం కాగువాడ గ్రామంలో ఆదివారం నిర్వహించిన సుపరిపాలనలో - తొలి అడుగు ఇంటింటికి తెలుగు దేశం(డోర్ టు డోర్ కాంపైనింగ్)కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు. తధనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభు త్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.అలాగే అన్నదాత సుఖీభవ మరియు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సంక్షేమ పథకాలు అమలు చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలోక్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్ లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రన్న నిత్యవసర సరుకుల పంపిణీ

విశాలాంధ్ర-లావేరు: మండలం గుమడాం పంచాయతీ వాళ్ళేపేట గ్రామంలో గొర్లె మంగమ్మ ఇటీవలె అకాల మరణం పొందారు. ఆ కుటుంబ సభ్యులకు నెలకు సరిపడే నిత్యవసర సరుకుల కోసం డబ్బులను కూటమి సీనియర్ నాయకులు మజ్జి రామ్మూర్తి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా లికూటమి సీనియర్ నాయకులు మజ్జి రామ్మూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు పిలుపు మేరకు సొంత సంపాదనలో కొంత మొ త్తం పేద కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశం తో గుమడాం పంచాయతీ పరిధిలో ప్రతీ నెల రెండు కుటుం ాలకు నెలకు సరిపడే 22 రకాల చంద్రన్న నిత్యవసర సరుకుల కిట్‌లి ను అంద జేస్తున్నాను అని తెలియ జేసారు. జూన్ నెల మొదటి కిట్ ను దివంగత గొర్లె మంగమ్మ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్ర మంలో వాళ్లే వెంకటరమణ, గొర్లే భువనేశ్, రౌతు అప్పలనాయుడు, వాళ్లే మురళి, గొర్లే రాముసాయుడు, వాళ్లే పైడితల్లి, వాళ్లే సూర్యారావు, వాళ్లే గోవింద, మీసాల కృష్ణ, గొర్లే ఓంకార్, శనపతి రమేష్ పాల్గొన్నారు.

ముందస్తుగా ఎమ్మెల్యే ఎన్‌ఈఆర్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-రణస్థలం: ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదుటి ఈ శ్వరరావు పుట్టినరోజు వేడుకలు పురస్కరిం చుకొని ముం దస్తుగా ఆదివారం ఎమ్మెల్యే ఎన్‌ఈఆర్ క్యాంప్ కార్యాలయంలో ఎచ్చెర్ల నియోజక వర్గ టీడీపీ సీనియర్ నాయకులు పిషిణి జగన్నాథం నాయుడు ఆధ్వర్యంలో ముందస్తుగా ఎమ్మెల్యే పుట్టినరోజు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోష్టా పంచాయతీ కూటమి నాయకులు మాజీ ఎంపీటీసీ పైడి అప్పుడుదొర, టీడీపీ యువ నాయకులు పిషిని హరి క్రిష్ణ, కూటమి నాయకులు, కోష్టా గ్రామస్తులు తదితరులు పాల్గొని ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేకు వారంతా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

పూడిక తీత పనులు ప్రారంభం

విశాలాంధ్ర-మందస: పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ప్రతి చేనుకు నీరు ప్రతి చేతికి పని అనే సంకల్పంతో అన్నదాతను అన్ని విధాలు గా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారని మండల టిడిపి అధ్యక్షులు భావన దుర్యోధన అన్నారు. ఆదివారం బాలిగ మూర్పింటి చెరువు కాలువలో కూడికతీత పను లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు పొలం కు సాగునీరు అందించేం దుకు ఎమ్మెల్యే శిరీష ప్రణాళికలు తయారు చేసుకున్నారని నిర్ణీత సమయం కంటే ముందుగానే పలాస, వజ్రపు కొత్తూరు మండలాలకు వంశధార నీరు అందిస్తున్నందుకు రైతాంగం తరపున కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు. మురిపిండి చెరువు సాగునీటి కాలువ పరిధి లో మూడు చెరువులు సుమారు 780 ఎకరాల సాగు భూములకు నీరు అందుతుందన్నారు. కాలువలు శుభ్రం లేకపోవడంతో గత ఐదేళ్లుగా వరిచేలు సగంలోనే ఎండిపోయే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు.(ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ,బావన ధిల్లేశ్వరరావు,గున్న శ్రీని వాస్, గున్నరఘుపతి, గున్న విక్రమ్,పొందూరు అశోక్, బెందాలం ఙ్ఖుఖరావు, మాదిన శ్రీకాంత్ పాల్గొన్నారు.

పాడి రైతు సంక్షేమానికి ప్రభుత్వం చేయూత : ఎమ్మెల్యే, కూన

విశాలాంధ్ర-ఆమదాలవలస: పాడి రైతుల సంక్షేమా నికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాల వలస పట్టణంలో పశు వైద్య కేంద్రంలో రైతులకు సబ్సిడీపై పశువుల దాణా ను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రభుత్వం నుంచి సబ్సిడీపై రైతులకు దాణా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గత వైసిపి పాలనలో 135 కోట్లు పంచదార ప్రభుత్వం కేటాయిస్తే అందులో 60 కోట్ల రూపాయలను పక్కదారి పట్టిం చారని విమర్శించారు. రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్ర మను ఏర్పాటు చేసుకోవాలని సూచిం చారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంద న్నారు. కార్యక్రమంలో పశుసంవ ర్థక శాఖ ఏడి జి.నారాయణరావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జిక్యూ టివ్ మెంబర్ డాక్టర్ చాపర సుధాకర్, టిడిపి పట్టణ అధ్య క్షుడు సంపదరావు మురళి, టిడిపి సీనియర్ నాయ కులు తమ్మినేని విద్యాసాగర్, కూన అంజనేయులు, కొర్లకోట ఎంపిటిసి అన్నెపు భాస్కరరావు, పాతిన రమణమూర్తి, ాల్గొన్నారు.

ఏపీ ఈఏపీ సెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ఇంజనీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశానికి ఏపీ ఈఏపీ సెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ను సెట్ కన్వీ నర్ ప్రకటించారు. సెట్ రాసిన విద్యార్థులు ఈ నెల 7 నుంచి 16వ తేదీ లోగా ప్రాసెసింగ్ ఫీజును చెల్లించి, సర్టిఫికేట్లను అప్లోడ్ చేయాలి. ఓసీ, బీసీ విద్యార్థులు రూ.1200, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.600లు ప్రాసెసింగ్ ఫీజు ను చెల్లించాలి. ప్రాసెసింగ్ ఫీజు చెల్లించిన రసీదు, ఏపీ ఈఏపీ సెట్ ర్యాంకు కార్డు, హాల్ టిక్కెట్, పదో తరగతి, ఇంటర్మీడియట్, 6 నుంచి ఇంటర్మీడియట్ వరకు స్టడీ సర్టిఫికేట్లు, టీసీ, కుల ధృవీకరణ పత్రాలను ఆన్లైన్లో పొందుపర్చాలి. ఆన్లైన్లో సర్టిఫికేట్ల పరిశీలన పూర్తయిన విద్యార్థులు ఈ నెల 13 నుంచి 18వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లను నమోదు చేసుకోవచ్చు. అప్పటికే నమోదు చేసిన ఆప్షన్లలో మార్పులు, చేర్పులను ఈ నెల 19న చేయొచ్చు. ఈ నెల 22వ తేదీన సీట్ల కేటాయింపు వివరాలను సెట్ కన్వీనర్ ప్రకటిస్తారు. 23 నుంచి 26వ తేదీలోగా సీటు పొందిన కళాశాలలో విద్యార్థులు రిపోర్ట్ చేయాలి. ఆగస్టు 4వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయి. వెబ్ ఆప్షన్ల నమోదులో ఎలాంటి సమస్యలు, సందేహాలు ఉన్నా శ్రీకాకుళం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని హెల్ప్ లైన్ కేంద్రాన్ని సం ప్రదించాలని కోఆర్డినేటర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నారాయణరావు సూచించారు. స్పెషల్ కేటగిరిలో సీటు పొందాలనుక ఉన్న విద్యార్థులు విజయవాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేసిన హెల్ప్ లైన్ కేంద్రాన్ని నిర్దేశించిన తేదీల్లో హాజరుకావాలన్నారు.

ఎయిర్ పోర్టుకు వ్యతిరేకంగా కొనసాగుతున్న లక్ష సంతకాలు సేకరణ

విశాలాంధ్ర-మందస: ఉద్దానంలో కార్గో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు నిరసనగా కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ లక్ష సంతకాల సేకరణలో భాగంగా ఆదివారం మండలం రాంపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు దున్న రామారావు నేతృత్వంలో రైతులు సంతకాల సేకరణను ప్రారంభించారు.ఈ సందర్భంగా మహిళ రైతులు మాట్లాడుతూ సమాజంలో అన్ని సమస్యలకు అభివృద్ధే పరిష్కార మార్గామా? అదే నిజమైతే పాలకులు చెబుతున్న అభివృద్ధి అందరకీ తారక మంత్రం అయ్యేది కదా అని అన్నారు. మాటలకు,చేతలకు పొంతన లేని ఈ కార్గో ఎయిర్ పోర్ట్ అభివృద్ధి ప్రజల్లో అనేక ప్రశ్నలు, అనుమానాలను రేకెత్తిస్తోందన్నారు. సమస్యల కన్నా ముందు ప్రజలు అడుగుతున్న మౌలిక ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. అన్నింటికి అభివృద్ధే అని బదులిస్తున్నా రని.ప్రజల భాగస్వామ్యంతో సంబంధం లేకుండా జరిగే ఈ కార్గో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు ప్రక్రియను అభివృద్ధి అనగలమా అని ప్రశ్నించారు. ఎవరికి నచ్చిన రాజకీయ పార్టీకి వాళ్ళు మద్దతు ఇచ్చికోండి..కానీ తమ భూమిలను మాత్రం ఇవ్వకూడదని..మనందరి మాట ఒకటే.. మనందరి పోరాటం ఒక్కటే.. మనందరి పార్టీ ఒక్కటే.. అదే భూ బాధితుల పార్టీ అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో తామాడ. తుంభనాదం, మర్ల.జనార్దన్ రావు, దున్న.జోగారావు, జుత్తు.కోదండరావు, మర్ల. వేమయ్య, కీలు.ముఖలింగం, కీలు.కాంతారావు, మర్ల. సంతోష్, జుత్తు.భూపతి గ్రామ కమిటీ సభ్యులు బాధిత రైతులు మహిళలు పాల్గొన్నారు.

దంత పీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-జలుమూరు: సారవకోట మండలం మదనాపురం జరాలి చంద్రయ్యపేట గ్రామాలకు మంగళవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని సారవకోట విద్యుత్ శాఖ ఏఈ జె రమేష్ తెలిపారు. కొత్తపెల్లి 33/11 కేవీ పరిధి లెవెన్ కె.వి దంత్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఆయన అన్నారు. టెక్కలి డి ఇ శంకర్రావు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆ ప్రాంతంలో మరల చేపడుతున్నందున సరఫరా అంతరాయం ఉంటుందని అన్నారు వినియోగదారులు సహకరించాలని కోరారు.

కేశవరావు మృతికి ఎమ్మెల్సీ నివాళులు

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట మండలం మామిడిపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన వైసీపీ నేత గొరకల లింగరాజు తండ్రి, ప్రముఖ కాంగ్రెస్ వాది గొరకల కేశవరావు మృతికి ఎమ్మెల్సీ నర్తు రామారావు నివాళులు అర్పించారు. ఆదివారం మామిడిపల్లి గ్రామంలో లింగరాజు ఇంటి వద్ద కేశవరావు చిత్రపటానికి పూలమాల వేసి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబీకులతో మాట్లాడి అన్ని వేళల్లోను వైసీపీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాతిన శేషగిరి, ఎంపీటీసీ దున్న మాధవరావు, గేదెల ఈశ్వరరావు, గేదెల శివరాం, గొరకల రామారావు, గొరకల లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనతో కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-సోంపేట: కంచిలి మండలం గోకర్ణపురం గ్రామంలో ఆదివారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షుడు మాదిన రామారావు సారథ్యంలో ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్, జనసేన ఇన్‌చార్జ్ దాసరి రాజు ముఖ్యఅతిథులుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని కరపత్రాల ద్వారా వివరించారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి, సంక్షేమాన్ని అందిస్తూ ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి దశల వారీగా వివిధ కార్యక్రమాలను చేపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జగదీష్ పట్నాయక్, బంగారు కురయ్య, తమరాల శోభన్‌బాబు, మద్దిలి ఆనంద్, తదితర నేతలు పాల్గొన్నారు.

పెంపుడు జంతువుల వ్యాధులు పట్ల అప్రమత్తతో మెలగాలి

విశాలాంధ్ర-టెక్కలి: పెంపుడు జంతువులు నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులు పట్ల అప్రమత్తతో మెలగాలని డివిజన్ ఉపసంచాలకులు సిహెచ్ నరసింహులు పేర్కొన్నారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని మండలంలోని స్థానిక పశువైద్యశాల ప్రాంగణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూగజీవాల పెంపకంలో అవగాహనతో పాటుగా అప్రమత్తత ఎంతో అవసరమని అన్నారు. ఎంతో అభిమానంగా పెంచుకునే కుక్కల నుంచి ర్యాబిస్ వ్యాధులు మనుషులకు సోకే అవకాశం ఉందని ఈ వ్యాధులను జినోసిస్ డిసీజెస్ అని అంటారని తెలిపారు. అనంతరం అతిథిగా పాల్గొన్న మండల అధ్యక్షులు బగాది శేషగిరి రావు మాట్లాడుతూ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సహకారముతో జంతువుల ఆరోగ్యకరమైన జీవనం కోసం వ్యాధులను నివారించే పశువులకు ప్రతి సీజన్లో ఎలాంటి వ్యాధులు రాకుండా అప్ర మత్తంగా ఉండి వాటిని నివారించే దిశగా అడుగులు వేయాలని డాక్టర్లకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కోళ్ల లవ కుమార్, జిల్లా ఆసుపత్రి వైద్యులు బి లక్ష్మణరావు, ఏడి బి వెంకటరమణ, పశుసంవర్ధక శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి : బెందాళం అశోక్

విశాలాంధ్ర-కవిటి: కూటమి ప్రభుత్వంలోనే పాడి రైతులకు మేలు జరుగుతుందని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు.ఈ మేరకు ఆదివారం రామయ్య పుట్టుగలోని తన క్యాంపు కార్యాలయం వద్ద పాడి రైతులకు సబ్సీడీపై దాణా అందజేశారు. 50 కేజీల బస్తా రూ.1110 కాగా సబ్సీడీపై రూ.555లకు అందజేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని మొత్తం 153 మంది రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు పి.కృష్ణారావు, మాజీ జడ్పీటీసీ బి. రమేష్, ఎఎంసీ చైర్మన్ మణిచంద్ర ప్రకాష్, పిఎసిఎస్ అధ్యక్షులు ఎర్ర బాసు ప్రధాన్, సీనియర్ నాయకులు సీపాన వెంకటరమణ, కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ బి.చినబాబు, భీమారావు రౌల్లో, జెవివోలు పురుషోత్తం, రవికుమార్,సూర్య నారాయణ, సైద్ బాషా, సూర్య, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంపునకు కసరత్తు : ఎమ్మెల్సీ గాదె



విశాలాంధ్ర-నరుబుజ్జిలి/ బుర్జ: రాష్ట్రంలోని అన్ని గురుకుల విద్యాసంస్థల్లో ఉద్యోగ విరమణ వయస్సును 62 ఏళ్ల కు పెంచేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు స్పష్టం చేశారు. బుర్జ మండలం కొల్లివలస లోని డా. బీఆర్ అంబేద్కర్ గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ డి. దేవేంద్ర రావు పదవీవిరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రస్తు తం ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 62 ఏళ్లుగా ఉంది. కానీ, గురుకులాల్లో మాత్రం ఇంకా 60 ఏళ్లే అమల్లో ఉంది. దీనిపై ఇప్పటికే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకునేలా చర్చలు సాగుతున్నాయని, మిగతా ఉద్యోగుల మాదిరిగా గురుకులాల సిబ్బందికీ 62 ఏళ్ల పదవీ విరమణ వయస్సు వర్తించేందుకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పదవీ విరమణ సభలో దేవేంద్రరావు సేవలను పలువురు వక్తలు కొనియాడారు. విద్యార్థుల అభ్యున్నతికి మార్గదర్శిగా నిలిచిన ఆయన, ప్రతి విద్యార్థిని తన కుటుంబ సభ్యులుగా భావిస్తూ మార్గనిర్దేశం చేశారు. నియమ నిబంధనలు పాటిస్తూ విలువలకు ప్రాధాన్యత ఇచ్చిన ఆయన జీవితం తదితర ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ ఎన్. సంజీవరావు, డిసిఓ జి. గ్రేస్, విశ్రాంత డిసిఓ ఎన్. బాలాజీ నాయక్, వివిధ గురుకులాల ప్రిన్సిపాళ్లు, సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రమాదపుటంచన వంశధార వంతెనలు

దిన దిన గండంగా ప్రయాణాలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలంలో వం శధార వంతెనలు ప్రమాదపటంచిన ఉన్నా యి. వంశధార ప్రధాన కాలువపై ఉన్న వం తెనలు పాకి వలస, కన్యవలస, దుప్పలపాడు వంటి అనేక గ్రామాల వద్ద వంతెనలు శిధి లమై ఎప్పుడు కూలిపోతాయే తెలియని పరిస్థి తి నెలకొని ఉంది. కన్యవలస వంతెనపై రై లింగ్ పూర్తిస్థాయిలో కూలిపోవడంతో ఇప్ప టికీ పలుమార్లు ట్రిప్పర్లు, లారీలు, ట్రాక్టర్లు బోల్తా పడ్డాయి. అలాగే పాకివలస వద్ద వంతెన పరిస్థితి అదే విధంగా ఉంది. ఇక్కడ కూడా రెండుసార్లు ట్రిప్పర్లు కాలువలోకి బోల్తాపడ్డాయి. కోటబొమ్మాళి, సారవకోట, పాతపట్నం మండలాలకు కలుపుతూ ఉండే ఈ రోడ్డులో గ్రానైట్ భారీ లారీలు పెద్ద పెద్ద బండలతో ప్రయాణం సాగిస్తుం టాయి. ఏ రోజు కూలిపోతుందో, ఎటువంటి ప్రమా దం చోటు చేసుకుంటుందో తెలియని పరిస్థి తిలో ఈ వంతెనల పైనుంచి ప్రయాణం దినదిన గండంగా మారింది. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్న ఈ వంతెనలు నిర్మాణాలకు చొరవచోవడంలేదని, ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఈ వంతెనలను పునర్నిర్మాణం చేపట్టాలని సర్వత్రా కరుతున్నారు.

పెంపుడు జంతువులకు టీకాలు తప్పనిసరి

విశాలాంధ్ర-మందస: పెంపుడు జంతువులకు తప్పని సరిగా టీకాలు వేయాలని మందస మరియు హరిపు రం పశు వైద్యులు డా.దువ్వాడ శ్రీకాంత్, డా. కిల్లి ఉమ భారతిలు అన్నారు. ఆదివారం ప్రపంచ జూనో సిస్ దినోత్సవం సందర్భంగా మందస పశు వైద్యశాలలో పెంపుడు జంతువులకు (కుక్కలకు) ఏంటి రాబిస్ టీకాలను వేసారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ జంతువులనుండి మనుషలకు సంక్రమించే వ్యాధులను జూనోటిక్ వ్యాధులు అంటారని, ఈ వ్యాధుల నివారణకు ప్రజలు అవగాహన పెంచుకొని ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వీటి నివారణ పట్ల చైతన్య వంతులను చేసేందుకు ప్రపంచ వ్యాప్తంగా జులై 6న ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని నిర్వహి స్తున్నారని తెలిపారు. అనంతరం హాస్పిటల్ కు తీసుకువచ్చిన పెంపుడు జంతు వులకు ఏంటిరాబిస్ టీ కాలను వేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సి.హెచ్. ప్రసన్న, అనూష, బాల కృష్ణ, హరికృష్ణ, శ్రీ ను, కళ్యాణ్ కుమార్, లక్ష్మి, పార్వతి, రాజ్యలక్ష్మి, ఉమా, మురళి, కూర్మారావు, తిరుప తి,పురు షోత్తంలు పాల్గొన్నారు.

నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: నేడు (సోమవారం) ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక జిల్లా పరిషత్ లో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీ కోసం.ఏపీ.జీ వోవీ.ఇన్) వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చు నని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే లి1100లి (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

హెూటల్ దగ్గర వివాదం - యువకుడు హత్య

విశాలాంధ్ర. కొత్తూరు: మండలం వసప గ్రామంలో ఒక హెూటల్ దగ్గర ఒక యువకుడుకి హెూ టల్ నిర్వాహకుడు మధ్య పాత బకాయి లు కు సంబంధించి .మాటామాటా పెరిగి వివాదానికి దారి తీసి. లుకలాపు చిన్నా.రావు అనే 20 ఏళ్ల యువకుడు హత్య కు దారితీసింది వివరాలు ఇలా ఉన్నాయి శంకర్ రావు అనే వ్యక్తి చిన్న పాటి హెూటల్ నడుపుతూ జీవనం సాగి స్తున్నాడు యువకుడు చిన్నారావు హెూటల్ కి వెళ్ళాడు పాత బకాయిలు విషయం పై శంకర్ రావు నిలదీశాడు వివాదం పెద్ద దిగామారి కొట్లాట వరకు వెళ్ళింది హెూటల్‌లో ఉన్న గొడ్డలితో శంకర్ చిన్నారావు తలపై కొట్టడంతో యువకుడు చిన్నారావు . అక్కడ క్కడ మృతి చెందాడు ఈ ఘటన పై మృతుడు తండ్రి బు డ్డు. పోలీస్‌లకు ఇచ్చిన.ఫిర్యాదు పై కేసు నమోదు చేశాం అని సీఐ .ప్రసాద్‌రావు తెలిపారు ఎస్ఐ సలీం విచారణ చేస్తున్నారు

ఎన్ పిటెల్ పోటీలో 200 ర్యాంక్ సాధించిన ఐతమ్

విశాలాంధ్ర-టెక్కలి: ఐఐటి చెన్నై ఈ ఏడాది మే నెలలో నిర్వహిం చిన జాతీయ స్థాయి ఆన్లైన్ పరీక్ష ఎన్ పిటెల్ లో అత్యంత ఆధునిక సాంకే తిక పరిజ్ఞాన పరీక్షకు, దేశ వ్యాప్తంగా మొత్తం 3712 ఇంజనీరింగ్ కళాశాల లకు చెందిన అధ్యాపకులు మరియు విద్యార్థులు పేర్లు నమోదు చేసుకోగా, ఆ పరీక్షలో టెక్కలిలోని ఆదిత్య ఇంజనీ రింగ్ కళా శాల 200వ ర్యాంక్‌లో నిలిచింది. ఎన్ పిటెల్ స్పోక్ ఐతమ్ కళా శాల ఆచార్యులు డాక్టర్ డి యుగంధర్ అసోసియేట్ డీన్ కు, జూలై 5వ తేదీ నాడు, ఐఐటి చెన్నై మెయిన్ కోఆర్డినేటర్ ఆండ్రూ తంగరాజ్ చేతులు మీదుగా ఈ ర్యాంకింగ్ ధ్రువపత్రాన్ని ప్రధానం చేసినట్లు డైరెక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరరావు ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

పురుగు మందుతాగి గృహిణి ఆత్మ హత్య

విశాలాంధ్ర-నందిగాం: మండలం రాంపురం పంచాయతీ జయపురం గ్రామానికి చెందిన రాంపురం రత్నాలు (54) పురుగుల మందు తాగి ఆదివారం ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రత్నాలకు రెండు కళ్లు కనిపించకపోవడంతో భర్త విశాఖపట్నం ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రికి తీసుకువెళ్లాడు. డాక్టర్లు చేతులెత్తేయడంతో స్వగృహానికి తీసుకువచ్చారు. రెండు కళ్లు కనిపించడం లేదని నేను బతికి ఉండి ఎవరికి ప్రయోజనమని మనస్థాపం చెంది శనివారం అర్ధరాత్రి పురుగుల మందు సేవించింది. విషయం తెలుసుకున్న భర్త, కుటుంబ సభ్యులు టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. భర్త మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెచ్‌సీ కెన్నారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

మండల తెలుగు యువత అధ్యక్షులుగా దవల

విశలాంధ్ర-నరుబుజ్జిలి: సరుబుజ్జిలి టీడీపీ మండల యువత అధ్యక్షులుగా దవల సింహా చలం ఎంపిక అయ్యారు. గత ఎన్నికలనుంచి సింహాచలం పార్టీ కోసంచాలా కష్టపడ్డారని సిం హాచలం ఎంపిక హర్షనీయం అని పలువురు కొనియాడారు..

పెంపుడు జంతువులతో అప్రమత్తంగా ఉండండి

టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు రమేష్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ఇళ్లల్లో పెంచుకునే జంతువులతో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని స్థానిక తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ అన్నారు. ఆదివారం స్థానిక ప్రాంతీయ పశు వైద్యశాలలో వరల్డ్ జునోసిస్ డె సందర్భంగా పెంపుడు జంతు వులకు నిర్వహించే ఉచిత వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఇళ్లల్లో కుక్కనో, పిల్లి నో పెంచుకోవడం ఫ్యాషన్ అయిపోయిందని, అయితే వాటి పెంపకం విషయంలో కూడా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకుంటూ, ఎప్పటికప్పుడు వైద్యుల సూచన మేరకు వ్యాక్సిన్లు వేయిస్తూ మన ఆరోగ్యాలను కూడా కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా పిల్లలను పెంపు డు జంతువుల వద్ద జాగ్రత్తగా ఉంచాలని ఆయన సూచించారు. అనంతరం స్థానిక పశు వైద్యశాఖ ఉప సంచాలకులు మంద లోకనాథ మాట్లాడుతూ జంతువుల నుంచి మనుషులకు సంక్ర మించే వ్యాధు లపై ఫ్రాన్స్ కు చెందిన లూయిస్ పా శ్చర్ అనే శాస్త్రవేత్త పరిశోధనలు చేసి రేబిస్నే అనే వ్యాక్సిన్ కనుగొ న్నారని అది ప్రతి ఆరు నెలలకు ఒకసారి కుక్కలకు వేయిస్తుండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి లక్కినేని కిరణ్ కు మార్, తెలుగు దేశం పార్టీ నేతలు వెలమల విజయలక్ష్మి, వెలమల కామేశ్వరరావు, కర్రి అప్పారావు, దేవాది సింహాద్రమ్మ, లాడి శ్రీనివా సరావు, పంచా యతీ కార్యదర్శి చింతాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆమదాలవలస పురపాలక సంఘం

ఇ-ప్రొక్యూరుమెంటు టెండరు నోటీసు

రేఖా నెం. 284/2025- E1, తేది:05.07.2025

ఆమదాలవలస పురపాలక సంఘం పరిధిలో ఈ దిగువ తెలిపిన పనులకు ఇ-ప్రొక్యూరుమెంటు ద్వారా మూడవసారి టెండర్లు కోరబడుచున్నవి.

BPS-2019 & LRS-2020	1	అంచనా కాంట్రాక్ట్ విలువ : 9,22,179/-

1	బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ చేయుటకు ప్రారంభ తేది:	07.07.2025, ఉ.గం.11.00 లకు
2	బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ చేయుటకు ఆఖరు తేది:	14.07.2025, మ. గం.1.00 లకు
3	బిడ్ స్వీకరించుటకు ఆఖరు తేది :	14.07.2025, మ. గం.3.00 లకు
4	బిడ్ తెరుచు తేది.	14.07.2025,, సా. గం.4.00 లకు

ఇతర వివరములకు ఆఫీసు పనివేళల్లో సంబంధిత విభాగ అధికారులను సంప్రదించి తెలుసుకోవచ్చును.

కమిషనరు
ఆమదాలవలస పురపాలక సంఘం

ఘనంగా డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి

విశాలాంధ్ర-పలాస: జన సంఘ్ పార్టీ వ్యవస్థాప కులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆదివారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కోవెల వీధిలో ఆయన చిత్రపటానికి జిల్లా బిజెపి కార్యదర్శి పాలవలస వైకుంఠరావు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టరు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అఖండ భారత మే ఆదర్శంగా ఈ దేశ ప్రజలు సంఘటితమే సిద్ధాంతంగా పని చేసిన కర్మ శీలి అని అన్నారు. సాంస్కృతిక ఆర్థిక జాతీయ వాదమే పునాదిగా, భారతీయ సనాతన ధర్మ రక్షణే ధ్యేయంగా ఉండాలని భారతీయ జనసంఘ్ పార్టీని స్థాపించిన మార్గదర్శి అని కొనియాడారు. స్వతంత్ర భారత రాజకీయాలలో సిద్ధాంత రహిత రాజకీయాలు చేసిన మహోన్నతుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 1901 జూలై 6న అశుతోష్ ముఖర్జీ, రాణి జోగమయా దేవి దంపతులకు జన్మించారు. అసామాన్యమైన మేధా శక్తి, తెలివి తేటలు ఆయనకు దైవం ఇచ్చిన వరం అని అన్నారు. ఏకాదశి పుణ్య తిథి రోజున ముఖర్జీ జయంతి జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు పాలవలస పద్మావతి, భూరగాపు గజలక్ష్మి, పొందర పుణ్యవతి, తెలకల కృష్ణారావు, పొందర శిరి, పొందర రాధ,టి శకుంతల తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ నీలకంఠంకు నివాళి

విశాలాంధ్ర-పలాస: విజ్ఞత, విలువలతో సుదీర్ఘ రాజకీయ ప్రయాణం సాగించిన పలాస మాజీ సర్పంచ్, తెదేపా సీనియర్ నా యకుడు కొల్లకోట నీలకంఠం ఆకస్మిక మృతి తీవ్ర ఆవేదనకు లోనుచేసిందని ఏపీటీ వీసీ ఛైర్మన్ వజ్జ బాబూరావు అన్నారు. ఆదివారం పలాసలో జరిగిన సంస్మరణ సభలో ఆయన మాట్లా డారు. తెద[illegible]పా పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి పీరుకట్ల విఠల్ తన ప్రసంగంలో నీలకంఠం ఆశయా లు అనుసరణీయమన్నారు. అంతకుముందు నీలకంఠం చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్ర మంలో నీలకంఠం సతీమణి లక్ష్మి, నాయకులు గురిటి సూర్యనారాయణ, గాలికృష్ణారావు, బడ్డ నాగరాజు, లొడగల కామేశ్వరరావు యాదవ్, అంబటి కృష్ణమూర్తి, కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

హామీలు నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం : దువ్వాడ శ్రీకాంత్

విశాలాంధ్ర-పలాస: రాష్ట్రంలో ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలుగుదేశం నాయకులు, సీనియర్ కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ అన్నారు. కూటమి ప్రభుత్వ పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి తిలక్ నగర్ 11 మరియు 12 ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలను దేశంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు గమనిస్తున్నారని అన్నారు. ప్రజా సంక్షేమం కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రం అభివృద్ధి దిశగా నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కొత్త సత్యం, డొక్కరి రాజారావు పిన్నింటి కాళీ,తాళసు కాంతారావు, శ్రీను, తంగుడు రాము, ఖగి, అర్జునుడు, రాణా భారతి,రవి,తిలక్ నగర్ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

పెంపుడు జంతువులతో అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-కవిటి: పెంపుడు జంతువుల నుంచి వ్యాధులు వ్యాపించకుండా వాటి యజమానులు అప్రమత్తంగా ఉండాలని పశు సంవర్ధకశాఖ జెఈవో పురుషోత్తం అన్నారు. పెంపుడు జంతువులకు ఎప్పటికప్పుడు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలన్నారు.ఈ మేరకు ఆదివారం ప్రపంచ జునోసిస్ దినోత్సవం సందర్భంగా కవిటి పశు వైద్య కేంద్రం వద్ద పెంపుడు జంతువులకు టీకాలు వేయించారు. అనంతరం యజమానులకు వాటి ద్వారా సోకే వ్యాధులపై అవగాహన కల్పించారు. పెంపుడు జంతువులు కుక్క, పిల్లి వంటివి కాటు వేస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవిఓలు రవికుమార్,సూర్య నారాయణ, సైద్ బాషా, సూర్య, ఏహెచ్ఏలు నీలవేణి, గోపాలమిత్ర బొడ్డ శంకర్, రాంజీ పెంపుడు జంతువుల పెంపకం దారులు తదితరులు పాల్గొన్నారు.

నేతాజీ కుటుంబానికి జనసేన పరామర్శ

విశాలాంధ్ర-మందస: మండలం మద్య గ్రామానికి చెందిన జన సైనికుడు జి.నేతాజి ఇటీవల ద్విచక్ర వాహన ప్రమాదంలో మృతి చెందాడు. ఈ సంఘటనలో నేతాజీ తల్లి కూడా గాయపడింది. ఈ సమాచారం తెలుసుకున్న జనసేన పార్టీ ఉమ్మడి ప్రదాన కార్యదర్శి సంతోష్ పండా ఆదివారం నేతాజీ కుటుంబానికి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయనతో పాటు పలాస ఎ.యం.సి డైరెక్టర్లు కిల్లి.బాలకృష్ణ,బతకల.భాస్కరరావు, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు తెలుకల.సందీప్, రాష్ట్ర తూర్పు కాపు సంఘ ఉపాధ్యక్షులు జనసేన నాయకులు పోలాకి.మోహనరావు, డొక్క.లక్ష్మీనారాయణ ,లంబాడ.అబి. ఉన్నారు.

ఘనంగా ముగిసిన రథోత్సవ ఉత్సవాలు

విశాలాంధ్ర-జలుమూరు: మండల కేంద్రం జలుమూరులో శనివారం సాయంత్రం ప్రారంభ మైన మారుదశమి రథోత్సవ కార్యక్రమం రాత్రి తో ముగిసింది ప్రధాన రహదారి ప్రక్కన గుండు చా మందిరం నుండి పురవీధుల్లో ఊరేగింపు చేస్తూ రాత్రికినలనాగుల వీధిలో గల జగన్నాథ స్వామి మందిరానికి చేరుకుంది. మేళ తాలాల మంగళ వాయిద్యాలు నడుమ అంగరంగ వైభ వంగా రధాన్ని జనం లాగుతూ ముందుకు కదుపుతూ ఆనందంగా ముగించుకున్నారు. కొన్ని దశాబ్దాల క్రితం నుండి జలుమూరు గ్రామానికి చెందిన వైద్యభూషణ వంశీయులు ఈ ఉత్సవ కార్యక్రమాల్ని చేపడుతున్నారు. 9 రోజులు పాటు ప్రత్యేక పూజలు పలు అవతారాలతో భక్తులకు దర్శనమిచ్చింది.

మాతలలో కూటమి ప్రభుత్వం తొలి అడుగు కార్యక్రమం

విశాలాంధ్ర కొత్తూరు :ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు చేపట్టిన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా స్వగ్రామమైన మాతలలో ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను జిల్లా టీడీపీ అధ్యక్షులు కలమాట వెంకటరమణ అడిగి తెలుసుకున్నారు. అదే విదంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, తొలి ఏడాది సాధించిన అభివృద్ధిని వివరించారు. అనంతరం అయన మాట్లాడుతూ, అధికారం చేపట్టిన ఏడాదిలోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో అధిక శాతం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తుంటే, వైకాపా నేతలు అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తాము ఇచ్చిన హామీలను అమలు చేసాం కాబట్టే ధైర్యంగా తొలి అడుగుతో ప్రజల మధ్యకు వచ్చామని చెప్పారు.

రోటరీ సేవలు విస్తృతం చేయాలి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: రోటరీ సేవలు మరింత విస్తృతం చేయాలని రోటరీ డిస్ట్రిక్ట్ 3020 పూర్వ గవర్నర్ అన్నారు. రోటరీ క్లబ్ శ్రీకాకుళం 2025-26 నూతన కార్యవర్గ బాధ్యతల స్వీకరణ మహోత్సవం స్థానిక ప్రైవేట్ హోటల్ లో ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా డిఎస్పీ వివేకానంద పాల్గొని రోటరీ చేస్తున్న సేవలను కొనియా డారు. కార్యక్రమంలో ముందుగా పూర్వ అధ్యక్షులు ముని శ్రీనివాస్ మరియు సెక్రటరీ సంతోష్ దూసి గత ఏడాది క్లబ్ చేసిన కార్యక్రమాలను వివరించిన అనంతరం నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. 10మంది నూతనంగా సభ్యత్వం తీసుకున్నారు. కొత్త కార్యవర్గంలో నూతన అధ్యక్షులుగా బరాటం శ్రీనివాస్, కార్యదర్శిగా కిల్లాన శ్రీనివాసరావు, కోశాధికారిగా కందుల నవీన్, ఉపాధ్యక్షులుగా డా.బి. సందీప్, ఎగ్జిక్యూటివ్ కోశాధికా రిగా పి.సూర్యనారాయణ, లెర్నింగ్ ఫెసిలిటేటర్ గా ఎ.సత్యన్నారాయణ, ఐపిపి ముని శ్రీనివాస్, మెడికల్ డైరెక్టర్ డా.ఎన్.విజయ్ కుమార్, మెంబర్షిప్ చైర్ ఎంఆర్.కె.దాస్, ఫౌండేషన్ చైర్ డి.శివ శంకర్, పబ్లిక్ ఇమేజ్ డాక్టర్ వెంకటస్వామి, సర్వీస్ ప్రాజెక్ట్స్ ఎ.అనంత రావు, యంగ్ లీడర్ డా.వి.సందీప్, గ్రీటింగ్ చైర్ ఐ.వెంకన్న చెట్టి, కమ్యూనిటీ సర్వీసెస్ దూసి. సంతోష్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో భాగముగా ఉత్తమ సేవలు అందించిన వారికి రోటరీ పురస్కారం అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ శ్రీకాకుళం పూర్వ అధ్యక్షులు మరియు సభ్యులు, రోటరీ ప్రతినిధులు, వక్తలు, ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమంతో కూటమి ప్రభుత్వం ముందుకు

విశాలాంధ్ర-కవిటి: కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళుతుందని బల్లిపుట్టుగ పంచాయతీ టీడీపీ తెలుగు యువత అధ్యక్షులు నర్సం మణి యాదవ్ అన్నారు. మండలంలోని యలమంచిపుట్టుగలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేర్చిన ఘనత చంద్రబాబు, పవన్ కళ్యాణేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు టి.రుద్రయ్య, యలమంచి. మోహన్, డి.నారాయణ రావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐచ్ఛిక సెలవు ఉన్నా లేనట్లే...

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఎన్నో ఏళ్ల నుండి పాఠశాల యూనిట్ గా వాడుతున్నటువంటి ఐదు ఐచ్ఛిక సెలవుల విషయంలో విద్యాశాఖ అధికారులు కొత్త మెలిక పెట్టారు. ఇంతవరకూ ఒక క్యాలెండర్ సంవత్సరంలో 5ఐచ్ఛిక సెలవులు ఉండేవి. ఆ ఐదు రోజుల్లో కూడా పాఠశాల యూనిట్ మొత్తంగా ఐచ్ఛిక శెలవు అనేది ఇవ్వడం జరిగేది ముఖ్యంగా ఈ ఐచ్ఛిక శెలవులు కార్తీక పౌర్ణమి, వరలక్ష్మి వ్రతం క్రిస్టమస్ ఈవ్, బాక్సింగ్ డే, నైన్త్ మోహర్రం, రథయాత్ర ఇటువంటి పర్వదినాల్లో అధికారులు శెలవులు మంజూరు చేసేవారు. నేడు తాజాగా విద్యాశాఖ ఉన్నతాధికారులు ఐచ్ఛిక శెలవు ఇకనుండి పాఠశాలలో టీచరు వ్యక్తిగతంగానే వాడుకోవాలి తప్ప పాఠశాల యూనిట్ ఇవ్వకూడదని పాఠశాల మూతపడకుండా చూడాలని తాజాగా కింది స్థాయి అధికారులకు మౌఖిక ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇక్కడ పాఠశాల మూత పడకుండా వ్యక్తిగతంగా వాడుకోవాలి అనే అంశం పరిశీలిస్తే అసలు ఈ రాష్ట్రంలో నాలుగు వేల పైచిలుకు మినిమం టైమ్స్ స్కేల్ ఉపాధ్యాయులు ఉన్నారు. వాళ్లని డెప్యూటేషన్ కి మొదటి ప్రాధాన్యతగా ఉపయోగిస్తారు కాబట్టి వాళ్లు అసలు ఐచ్ఛిక శెలవును ఉపయోగించుకునే పరిస్థితి లేదు. అలాగే రాష్ట్రంలో 12,000 పైచిలుకు ఏకోపాధ్యాయులు ఉన్నారు.వీరు ఐచ్ఛిక శెలవును ఉపయోగించుకునే పరిస్థితి వాళ్ల డెప్యూటేషన్ ఏర్పాటును బట్టి ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకి ఇప్పుడు చాలా మండలాలలో మొత్తంగా 20 పైచిలుకు ఏకోపాధ్యాయ పాఠశాలలున్నాయి. మరి 20 పైచిలుకు ఏకోపాధ్యాయ పాఠశాలకి డెప్యూటేషన్ అరేంజ్ చేయడమనేది సాధ్య పడుతుందా? ఇది అధికారులకు తెలియదా? ఇలా ఏర్పాటు చేయలేకనే ఈ నెల 5వ తేదీన ఇచ్ఛిక శెలవును అందరూ అప్లై చేసుకున్నా ఎమ్ఈఓలు ఆందరి ఐచ్ఛిక శెలవును రద్దు చేయడం గమనార్హం. ఇక ఉన్నత పాఠశాల విషయానికొస్తే 20 మంది పనిచేసే ఒక ఉన్నత పాఠశాలలో పదిమంది ఒకేసారి ఐచ్ఛిక శెలవు వాడుకోవడం వీలు పడుతుందా? సంబంధిత డ్రాయింగ్ అధికారి హెడ్మాస్టర్ ఇలాంటి సాహసం చేయగలరా? ఇక ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నటువంటి పాఠశాలలో ఒకరు శెలవుని ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఎదురవుతాయో కూడా ఆలోచించకుండా కేవలం ఏకపక్ష ధోరణితో అటువైపు ప్రభుత్వంతో గాని ఇటు ఉపాధ్యాయ సంఘాల నాయకులతో చర్చించకుండా ఏకపక్షంగా ఐచ్ఛిక సెలవులు రద్దు చేయడం అధికారుల వింత పోకడగా మొండి వైఖరిగా ఉపాధ్యాయ సంఘ నాయుకులు, సామాన్య ఉపాధ్యాయులు, మేధావులు, విశ్లేషకులు,విద్యా రంగ నిపుణులు చర్చించుకుంటున్నారు. అసలు ఐచ్ఛిక శెలవులు విషయంలో నిబంధనలు ఏం చెబుతున్నాయి అంటే జీవో ఎంఎస్ నెంబర్ 52 తేదీ 04-02-1981 మరియు జీవో ఎంఎస్ నెంబర్ 1205 తేదీ 23-11-81 ద్వారా అన్ని మేనేజ్మెంట్ పాఠశాలలలోను ఉపాధ్యాయులకు పాఠశాల యూనిట్ గా ఒక క్యాలెండర్ సంవత్సరంలో ఐదు రోజులను ఆప్షనల్ సెలవులుగా వాడుకోవచ్చును. మరి నిబంధనలు ఈ రకంగా స్పష్టంగా చెబుతున్నప్పటికీ గత కొన్ని దశాబ్దాలుగా ఇది అమలు జరుగుతుండగా ఇప్పుడు ఉన్నట్టుండి విద్యాశాఖ అధికారులు ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని 5వ తేదీన విద్యాశాఖ ఉపాధ్యాయ సంఘాలతో జరిగిన సమావేశంలో ఉపాధ్యాయ సంఘాలన్నీ ఓహెచ్లు విషయంలో పాత వద్ధతి లోనే పాఠశాల యూనిట్ గానే ఐచ్ఛిక శెలవులు వాడుకునే సదుపాయం కల్పించమని అడగ్గా పిల్లలకి మధ్యాహ్న భోజనం కల్పించాలనే సదుద్దేశంతో పాఠశాల మూతపడకుండా టీచర్లని వ్యక్తిగతంగా వాడుకోమని చెప్పడం జరిగిందని దీనిలో మరే ఉద్దేశం లేదని అధికారులు చెప్పడం ఒక విడ్డూరం. అసలు ఉన్నతాధికా రులు సమాధానం చూస్తుంటే సెలవు దినాల్లో కూడా మధ్యా హ్న భోజనం [illegible] కల్పిస్తారా?మధ్యాహ్నం భోజనం పేరిట ఇలా నిబంధనలకి తూట్లు పొడవడం కూటమి ప్రభుత్వానికి సరికా దని ఇప్పటికే ఆర్థిక బకాయిల విషయంలోనూ పెండింగ్ డిఏ విషయం లోనూ ఆలస్యం అవుతున్న పిఆర్సి విషయంలోనూ రాష్ట్రంలో ఉద్యోగులు మరియు ఉపాధ్యాయులంతా గుర్రుగా ఉన్న సంగతి అందరికీ తెలిసిందే ఇప్పుడు శెలవు అంశాన్ని కూడా ఉపాధ్యాయుల అభిప్రాయాన్ని పూర్తిగా పరిగణలోకి తీసుకోకుండా ఇక్కడ నిబంధనలు కూడా పూర్తిగా గాలి కొదిలేసి విద్యాశాఖ అధికారులు ఏకపక్షమైన నిర్ణయాలు తీసుకోవడం చూస్తే రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వానికి ఉద్యోగుల నుంచి ఎదురు దెబ్బ తగలనుందని స్పష్టంగా మనకి ఇక్కడ అర్థమవుతుంది. ఏది ఏమైనాకూటమి ప్రభుత్వంలో విద్యాశాఖలో ఎదేచ్చాగా జరుగుతున్న నిబంధనలు ఉల్లంఘన ముఖ్యంగా ఉద్యోగులు ఏరుకోరి తెచ్చుకన్న కూటమి ప్రభుత్వం ఉద్యోగులు పట్ల ఇలా కర్కశంగా వ్యవహరించడం ఎవరికీ అంతు పట్టడం లేదు. ఓహెచ్లు పాత పద్ధతిలోనే పాఠశాల యూనిట్ గానే ఉండాలి పాఠశాల మూతపడ కుండా వ్యక్తిగతంగా వాడుకోమనడం వలన మన రాష్ట్రంలో 10శాతం ఉపాధ్యాయులు కూడా ఓహెచ్లు ఉపయోగించుకునే పరిస్థితి లేదు.

కొర్లాం అగ్రహారం భూములు వారసత్వపు హక్కు

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట మండలం కొర్లాం పంచాయతీలో గల అగ్రహారపు భూములు వారస త్వంగా వచ్చినవని ఈ విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదని రైతులు ఉద్ఘాటించారు. ఈ మేరకు కొర్లాం గ్రామ సచివాలయంవద్ద ఆది వారం రైతులందరూ సమావేశమ య్యారు. గత ప్రభుత్వ హయాంలో 2023లో జరిగిన రీసర్వేలో చోటు చేసుకున్న అవకతవకల వల్ల రెవెన్యూ యంత్రాంగం తమ నిర్లక్ష్యాన్ని చాటుకుంటూ హక్కులను ఇతరులకు దారాదత్తం చేయడం సహించరాని విషయమన్నారు. దీనిపై ఎందాకైనా పోరాటం చేపట్టి హక్కులను సాధిస్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర స్థాయి రెవెన్యూ అధికారులు లంచాలకు కక్కుర్తిపడి భువనేశ్వర్‌పాడి వారసులకు అమ్ముడుపోయారని ఆరోపించారు. రైతులతో రీసర్వే నిర్వహించి హక్కులను ఇతరులకు ఎలా దారాదత్తం చేస్తారని ప్రశ్నించారు. రీసర్వే రిపోర్టును పూర్తిగా విస్మరించి అధికారులు అగ్రహారం రైతులను నిలువునా అన్యాయం చేశారని దీన్ని ఎట్టి పరిస్థితుల్లోను సహించ బోమని అన్నారు. గ్రామస్థాయి అధికారులు మొదలు ఉన్నత స్థాయి అధికారుల వరకు రైతుల అభ్యర్థనలను పక్కనబెట్టి జమిందారులకు కొమ్ము కాస్తున్నారని రైతులు ధ్వజమెత్తారు. ఈ పరిస్థితుల్లో ప్రస్తుత ప్రభుత్వం రైతుల తరపున నిలవాలని, న్యాయం చేయాలని అభ్యర్థించారు.

తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్

విశాలాంధ్ర-హిరమండలం: కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను పురస్కరించుకుని పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మండలం రుగడ గ్రామంలోఆదివారం నిర్వహించిన సుపరిపాలనలో - తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం (డోర్ టు డోర్ కాంపైనింగ్) కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు. తదనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.అలాగే అన్నదాత సుఖీభవ మరియు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సంక్షేమ పథకాలు అమలు చేసే దిశగా అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తగ్గుతున్న వసతి గృహాలకు ప్రవేశాలు- జలుమూరులో 25మంది విద్యార్థినీలు

విశాలాంధ్ర-జలుమూరు: మండల కేంద్రం జలుమూరు షెడ్యూల్డ్ కులాల బాలికల వసతి గృహంలో ప్రత్యేక ప్రవేశాలు సంఖ్య తగ్గుతుంది. కొంతకాలం క్రితం ఇదే వసతి గృహంలో సీటు కావాల ంటే ఎంతో రికమండేషన్ స్థానిక శాసనసభ్యుల ఆదేశాలు ఉండేవని నేడు వందల మంది చదివిన జలుమూరు వసతి గృహంలో కేవలం 25 మంది మాత్రమే ఉండడం చర్చనీయాంశమైంది. లక్షలాది రూపాయల ఖర్చు చేసి నిర్మించిన భవనాలు అనేక మౌలిక సదుపాయాలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నా జాయిన్ అయ్యేందుకు ఎవరు అంగీకరించకపోవడంతో ప్రత్యేక ఇక్కడ విద్యార్థినిల సంఖ్య తగ్గిపోవడం ఏ క్షణంలో ఈ వసతి గృహాలు ఎత్తివేస్తారేమోనని ప్రజలు బాహాటంగా అంటున్నారు. ముఖ్యంగా అనేకమంది విద్యార్థులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఏపీ మోడల్ స్కూల్ కేజీబీవిల వైపే మొగ్గు చూపుతున్నారని విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

బొడ్డేపల్లి రమేష్ కుమార్‌కు సన్మానం

విశాలాంధ్ర-ఆమదాలవలస: వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమితులైన మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, సీనియర్ వైసీపీ నాయకులు బొడ్డేపల్లి రమేష్ కుమార్‌కు ఆదివారం నియోజకవర్గ సమన్వ యకర్త డాక్టర్ చింత రవి కుమార్ ఆధ్వర్యంలో అభినం దించి సన్మానం చేశారు. ఆయనకు పట్టణ క్యాడర్ ఆప్యాయంగా అభినందించి వారి అభిమానాన్ని చాటు కున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పట్టణంలోని 23 వార్డుల్లోని వైసిపి, బొడ్డేపల్లి అభిమానులు ఓటుకు చేరి జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా ఎన్నుకునేం దుకు కలిసికట్టుగా పని చేద్దామని తీర్మానించారు. అలాగే క్యాడర్లో ఈ కార్యక్రమం కొత్త జోష్ ను నింపింది. ఉత్సాహంగా కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చింతాడ రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న వైఫల్యాలను ప్రజల ముందు సాక్షాత్కరించాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గద్దె నెక్కిన తర్వాత ప్రభుత్వం అమలు జరపడం లేదని దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. సన్మాన గ్రహీత బొడ్డేపల్లి రమేష్ కుమార్ మాట్లాడుతూ పదవులు అలంకార ప్రాయం కాకుండా వైసీపీని అధికారంలోకి తెచ్చేందుకు అహర్నిశలు కృషి చేసే విధంగా ఉంటాయని తెలిపారు. తన తాత స్వాతంత్ర సమరయోధులు మాజీ శాసనసభ్యులు చౌదరి సత్య నారాయణ, సుదీర్ఘకాల ఎంపీ బొడ్డేపల్లి రాజగోపా లరావు వారసత్వాన్ని పునికి పుచ్చుకొని సేవ చేస్తున్నానని తెలిపారు. వారి ఆశయాలు కొనసాగించి ఒక మంచి వ్యక్తిగా గుర్తింపు పొందాల అన్నదే ఆశయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో 23 వార్డుల ప్రతినిధులు యువత అభిమానులు పాల్గొని అభినందనలు తెలిపారు.

వెంకటేశ్వరస్వామి ఆలయంలో తొలి ఏకాదశి పూజలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ఎచ్చెర్లలోని శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం తొలి ఏకాదశి పూజలు జరిగాయి. స్వామి వారికి ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజ లు జరిపారు. ఆలయ అర్చకులు దూబ శరత్ కుమార్ (భవానీ) ఆధ్వర్యంలో సుప్రభాత సేవ, అష్టోత్తర పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ధర్మకర్త డాక్టర్ గుంప శివప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి

విశాలాంధ్ర-టెక్కలి: బీజేపీ యువ మోర్చా జిల్లా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి అధ్యక్షతన ప్రముఖ జాతీయ వాది, మాజీ కేంద్ర మంత్రి, భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు, బీజేపీ పార్టీ కార్యకర్తలకు స్ఫూర్తి ప్రదాత అయిన డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా 119 పోలింగ్ బూతులో ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించారు. అనం తరం ప్రధానమంత్రి నరేంద్ర మోధీ సేవా, సుపరి పాలన, ప్రజల సంక్షేమ ధ్యేయంగా 11 సంవత్సరాల పరిపాలన పూర్తి అయిన సందర్భంగా ప్రతి పోలింగ్ బూతులలో నరేంద్ర మోధీ చేసిన అభివృద్ధి, పేదల సంక్షేమ పనుల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ,ఎస్టి మోర్చా శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు జన్ని పరమేష్, టెక్కలి మండల కో కన్వీనర్ నడుపూరి లక్ష్మీనారాయణ, మండల ఉపాధ్యక్షులు పిట్ట రాము, అనిల్, మంటూ, అరవింద్ సతీష్, క్యాదర్, రాము, ప్రశాంత్, సునీల్, పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం దగాకోరు ప్రభుత్వం

- అధికార ప్రభుత్వ మోసాన్ని ప్రజలకు వివరించాలి

విశాలాంధ్ర-కవిటి: కూటమి ప్రభుత్వం దగాకోరు ప్రభుత్వ మని సూపర్ సిక్స్ ఇచ్చిన హామీలు అమలు చేయక ప్రజలకు నిలువునా మోసం చేస్తున్నారని శ్రీకాకుళం జిల్లా వై.యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ప్రెసిడెంట్ తమ్మినేని సీతారాం, వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ పరిశీల కులు ఎమ్మెల్సీ కుంభ రవిబాబు, ఎమ్మెల్సీ నర్తు రామారావు మండిపడ్డారు. ఈ మేరకు ఆదివారం కవిటిలో గల అగ్నికు ల క్షత్రియ సంఘ భవనంలో చంద్రబాబు చేస్తున్న మోసాన్ని గుర్తు చేస్తూ ఇచ్ఛాపురం నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ శాసన సభ్యులు పిరియా సాయిరాజ్ అధ్యక్షతన బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ నియోజకవర్గ స్థాయిసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం లో గల నాలుగు మండలాలు, మున్సిపాలిటీలలో గల ప్రజల గడప వద్దకు వెళ్లి 3వ దశ, 4వ దశల్లో ప్రతీ గడపను చేరి క్యూఆర్ కోడ్ స్కానర్ ద్వారా జగన్మోహనరెడ్డి వాణిని ప్రతీ గ్రామాన వినిపించి చంద్రబాబు ప్రజలకి ఇచ్చిన హామీలను ఎలా మోసం చేశారన్నది ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రతీ వైసిపి నాయకులు నుంచి కార్యకర్తలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని వైయస్ జగన్మోహనరెడ్డి నిర్దేశిం చిన లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పోస్టర్లను విడుదల చేశా రు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, సర్పంచు లు, ఎంపీటీసీలు, నాయకులు, మున్సిపాలిటీ కి చెందిన కార్పొరేషన్ చైర్మన్లు,వైస్ చైర్మన్, జడ్పీటీసీలు, మాజీ ఏఎంసి చైర్మన్లు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, పార్టీ కన్వీనర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జింకిభద్రలో ఘనంగా అమ్మవారి ఉత్సవం

విశాలాంధ్ర-సోంపేట: ఈమండలం జింకిభద్ర గ్రామంలో ఆదివారం సాయంత్రం అమ్మవార్లకు చల్లదన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులంతా ఐక్యం గా అమ్మవార్లకు బోనాలు, నైవేద్యాలు సమర్పించి చల్లద నం చేశారు. ప్రతి ఏటా ఆషాడమాసంలో అమ్మవార్లకు మేళాతా ళాలతో వెళ్లి చల్లదనం చేయడం ఆనవాయితీ. ఈ కార్యక్ర మంలో గ్రామానికి చెందిన పలువురు పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వెంగళరావు కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు

విశాలాంధ్ర-ఆమదాలవలస: కూటమి ప్రభుత్వం తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్య పడుతుందని పియుసి చైర్మన్ ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ వెంగళరావు కాలనీలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఆదివారం మాజీ కౌన్సిలర్ రెడ్డి గౌరీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఏడాదిలో కూటమి ప్రభుత్వ పాలన లో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం ద్వారా లబ్ధిదారు లు పొందుతున్న సేవలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తు న్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ పథకా లను అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమం త్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో ప్రజలందరికీ సమన్యాయం అందుతుందని వివరించారు. గత వైకాపా పాలనలో రాష్ట్రం అప్పుల పాలు కావడంతో వాటిని సరి చేస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. వృద్ధులకు ఆస రాగా నిలిచేందుకు ఎన్నికల్లో గెలిచిన వెంటనే పింఛన్ ను పెంపుదల చేసి ఇంటి వద్దకే అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తల్లికి వందనం, దీపం -2, పింఛన్ పెంపుదల పథకాలను ప్రజలకు అందించా మన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం సమర్థవంతమైన పరిపాలన అందజే స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, టిడిపి నాయ కులు మొదలవలస రమేష్, రెడ్డి రాంబాబు, తమ్మి నేని విద్యాసాగర్, సంపద రావు మురళి, ఎన్ని శ్రీదేవి, కింజరాపు సుప్రియ, బోయిన సునీత, తదితరులు పాల్గొన్నారు.